GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



శుక్రవారం 4-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మోస్తరు వానకే అస్తవ్యస్తం


రహదారులన్నీ జలమయం.. గంటల తరబడి ట్రాఫిక్ జామ్
నేలకొరిగిన చెట్లు..విద్యుత్ స్తంభాలు
వికటించిన భూగర్భ సంపుల ప్రయోగం
ఆయా ప్రాంతాల్లో నిలిచిన వరద నీరు
జీహెచ్ఎంసీ ఆఫీసు ప్రాంతంలో అత్యధికంగా 9.65 సెం.మీల వర్షపాతం
రాగల మరో మూడు రోజులు వర్షసూచన ఎల్లో హెచ్చరికలు జారీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో గురువారం మధ్యాహ్నం నుంచి గ్రేటర్‌లో ఎడతెరిపి లేకుండా కుండపోత వాన కురిసింది. రాత్రి 7గంటల వరకు నగరంలోని హిమాయత్‌నగర్, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ప్రాంతంలో అత్యధికంగా 9.6 సెం.మీలు వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా ద్రోణి బలహీనపడినప్పటికీ ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండడంతో రాగల మరో మూడు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశాలున్నట్లు అధికారులు



# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ను అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు

- ట్రస్టు ద్వారా నిర్మించిన ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మాజీ మంత్రి
- రేవంత్ రెడ్డికి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెల్వదు
- దమ్ముంటే బందోబస్తు లేకుండా ప్రజల్లో తిరగాలని సీఎం కు సవాల్




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** పేదింటి కలను సహకారం చేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మాజీమంత్రి, సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి లు అభినందించారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఇంటిని గురువారం హరీష్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పేద ప్రజలకు

మిగతా 7లో

# టేడింగ్ లీలలు..ఇంతింత కాదయా!

## బ్రోకరేజ్ ఫీజు లేదంటూ సైబర్ వల

## పెట్టుబడి పెట్టించి.. ఘరానా మోసం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** స్టాక్ ట్రేడింగ్‌లో నో బ్రోకర్ ఫీజ్‌ద మీరు లిమిట్ లేకుండా ప్రతి రోజుల స్టాక్స్ కొనొచ్చు, అమ్మొచ్చు అంటూ నయా పంథాలో సైబర్‌నేరగాళ్లు అమాయకులను ఆకర్షిస్తున్నారు. స్టాక్ బ్రోకరింగ్ చేసే అసలైన సంస్థలు ఎంతో కొంత బ్రోకరేజి కమిషన్‌ను వసూలు చేస్తుంటాయి. కొందరు లావాదేవీలను, బట్టి మరికొందరు రోజు వారి ఒక్కసారి మాత్రమే కొంత కమిషన్ అంటూ డీమాట్ ఖాతాదారుల నుంచి వసూలు చేస్తుంటారు. తమ సంస్థలో డీమాట్ ఖాతా తెరవండంటూ పలువురు ఫోన్లు చేస్తూ కస్టమర్లను ఆకర్షిస్తుంటారు. అయితే సైబర్‌నేరగాళ్లు మాత్రం కొన్ని సార్లు తక్కువబ్రోకరేజీ, మరికొన్ని సార్లు నో బ్రోకరేజి కమిషన్ మా వద్ద మీరు ట్రేడింగ్ చేస్తే కావాల్సిన టిప్స్ ఇవ్వడమే కాకుండా

మిగతా 2లో

# నేషనల్ యూత్ అవార్డు అందుకున్న శివ కుమార్



▭ ఢిల్లీ పార్లమెంట్ లో అత్యుత్తమ యువ పురస్కారం అందజేత

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ కు భారత దేశంలో యువతకు అందించే అత్యుత్తమ నేషనల్ యూత్ అవార్డును ఢిల్లీ పార్లమెంట్ లో భారత యువజన మరియు క్రీడా సర్వీసులు శాఖ క్యాబినెట్ మంత్రి మన్సుఖ్ మండవియా చేతుల మీదుగా ప్రధానం చేసారు. 2022-23 సంకు గాను దేశంలో 12మంది యువతకు అందించిన అవార్డులో శివకుమార్ కు చోటు దక్కడం తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణం అని పలువురు అభినందనలు తెలియజెస్తున్నారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోను కలిపి నేషనల్ యూత్ అవార్డు శివ కుమార్ కే అవార్డు రావడం ప్రత్యేకం. శివ కుమార్ గత 13 సం.లుగా పర్యావరణ, యువత చైతన్యం, నిరుపేదలకు అందించిన సేవలు, వ్యవసాయ లో రైతులకు శివ అగ్రి క్లినిక్ సోషల్ మీడియా ద్వారా అందించిన కృషి, సామాజిక చైతన్యం పై అనేక కార్యక్రమాలు, అవయవధానం వంటి కార్యక్రమలను గుర్తించి ఈ అవార్డును అందజేశారని తెలిపారు. పార్లమెంట్ లో శివ కుమార్ కు అవార్డు ప్రధానం కార్యక్రమంలో తన సేవలను అందరి ముందు ప్రస్థావిస్తూ ఘనంగా అవార్డు అందజేశారు. శివ కుమార్ కు అవార్డ్ ప్రధానం చేసిన వారిలో యువజన క్రీడా సర్వీసులు శాఖ సహాయ మంత్రి రక్షా ఖాడ్సే, అధికారులు తదితరులు అందజేశారు.

# మోస్తరు వానకే అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రేటర్‌కు వాతావరణ కేంద్రం అధికారులు ఎల్లో హెచ్చరికలు జారీచేశారు.అస్తవ్యస్తంగా మారిన జనజీవనం గ్రేటర్‌లో గురువారం కురిసిన మోస్తరు వానకే నగరం చిత్తైంది. చాలా చోట్ల వర్షం నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో రోడ్లన్నీ చెరువులను తలపించాయి. పలు చోట్ల ఈదురు గాలులతో చెట్లు నేలకూలాయి. విద్యుత్‌కు అంతరాయం తప్పలేదు. వివిధ ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా సచివాలయం, రాజ్‌భవన్, సోమాజిగూడ మెర్క్యూర్ హోటల్ సమీపంలో నిర్మించిన భూ గర్భ సంపులు పని రాకుండా పోయాయి. భారీగా వరద నీరు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ముఖ్యంగా సచివాలయం సాక్షిగా వరద నీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్, సోమాజిగూడలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో భూ గర్భ సంపులు సైతం వాన కష్టాలను తీర్చలేకపోయాయని అటుగా వెళ్లే వాహనదారులు మండిపడ్డారు. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలుస్తుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంచనా వేసిన అధికారులు వాటర్ లాగింగ్ పాయింట్ల శాశ్వత నివారణకు ప్రభుత్వం వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్‌లను చేపట్టింది. రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో 50 వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలను రానున్న రెండు సంవత్సరాలలో చేపట్టాలని నిర్ణయించింది. ఒక్కొక్కటి రెండు లక్షల లీటర్ల నుంచి 10.4 లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్‌లను రూ. 15.09 కోట్ల వ్యయంతో 14 నిర్మాణ పనులను చేపట్టగా 11 చోట్ల పనులు జరుగుతున్నాయి. ఇందులో మూడు చోట్ల సచివాలయం, రాజ్‌భవన్, సోమాజిగూడ ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన చోట్ల పనులు వివిధ పురోగతిలో ఉన్నాయి. వర్షం కురిసినప్పుడల్లా వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించామని, వాటర్ లాగింగ్ కాకుండా చర్యలు చేపడుతామని జీహెచ్‌ఎంసీ రోటీన్ డైలాగ్‌లు గురువారం కురిసిన వర్షానికి ఏ మాత్రం పనిచేయలేదని చెప్పవచ్చు. సిటీలో నిత్యం



రద్దీగా ఉండే అమీర్‌పేట, లక్డీకాపూల్, పంజాగుట్ట, ప్రకాశ్‌నగర్, రాణిగంజ్, బషీర్‌బాగ్ చౌరస్తా, పబ్లిక్ గార్డెన్స్ ముందున్న సీసీఎస్ వద్ద భారీగా వర్షపు నీరు నిలిచిపోయి వాహనదారులను ఇబ్బందులకు గురి చేసింది. కాగా జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్, హైడ్రా బృందాలు వర్షం కురుస్తున్న సమయంలో ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్‌టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి గురువారం అధికారులను ఆదేశించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డీప్ మ్యాన్‌హోళ్లను సీవరేజ్ సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలన్నారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్ మూతలను తెరవకూడదని ఆయన కోరారు. సమస్యలేమైనా ఎదురైతే జలమండలి కస్టమర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన సూచించారు. కాగా, వర్షానికి చెట్లు విరిగి విద్యుత్తు తీగలపై పడటం గంటల తరబడి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. సోమాజిగూడలో ఉన్న సూర్య కుటీర్ అపార్ట్‌మెంట్ వద్ద చెట్టు విరిగి విద్యుత్తు తీగలపై పడటం మూలన కరెంటు సరఫరా నిలిచిపోయింది. పాపిరెడ్డి కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌కు బ్యానర్ చిక్కుకోవడంతో కరెంటు సరఫరా లేకుండా పోయింది.



# సూర్యపేట డీఎస్పీ పార్థసారథిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట నూతన డిఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పార్థసారథిని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న మండల కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీను,గుణగంటి వెంకన్న,కనకటి పల్ల వెంకన్న మండల ప్రధానకార్యదర్శులు ఇరుగు కిరణ్, బంటు బద్రీ రామాలయం చైర్మన్ రామచందర్ రావు మిర్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటమల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడింగ్ లీలలు.. ఇంతింత కాదయా!

మా వద్ద ఉన్న ఎక్స్‌పర్ట్స్ నుంచి సలహాలు, సూచనలు ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ మోసాలకు పాల్పుతున్నారు. సాధారణంగా స్టాక్స్‌పై అవగాహన ఉన్న వారికి ఈ మార్కెట్ గూర్చి తెలిసి ఉంటుంది. బడంగ్‌పేట్‌కు చెందిన బాధితుడు బిటెక్ చేశాడు. లో బ్రోకరేజ్ కమిషన్‌తో ట్రేడింగ్ అఫర్ ఇస్తున్నామని, ట్రేడింగ్ ఎక్కువ చేసిన వాళ్లకు నో కమిషన్ అంటూ మేసేజ్ పంపించారు. అయితే తాము పంపించిన లింక్‌ను క్లిక్ చేసి మీ అదృష్టాన్ని పరీక్షించుకోండంటూ సూచించారు. బాదితుడు లింక్ క్లిక్ చేసి రూ. 20 వేలు పెట్టుబడి పెట్టి ట్రేడింగ్ చేశాడు. అందులో రూ. 5 వేలు లాభం రావడంతో వాటిని విత్ డ్రా చేశాడు. ఒక్కసారిగా లాభాలు చూడడంతో అది నిజమని నమ్మాడు. తరువాత డబ్బు డిపాజిట్ చేస్తూ ట్రేడింగ్ చేశాడు. అయితే లాభాలు మాత్రం స్క్రీన్‌పై కన్పిస్తున్నాయి, విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకుండా పోయింది. మీరు టార్గెట్‌కు చేరువలో ఉన్నారు.. మరికొంత ట్రేడింగ్ చేస్తే బ్రోకరేజ్ ఫీజు ఉండదు, మీ డబ్బు విత్ డ్రా చేసుకునే అవకావముంటుందంటూ నమ్మిస్తూ రూ. 6.16 లక్షలు పెట్టించారు. అయిత అందులో రూ. 1.08 లాభాలంటూ సైబర్‌నేరగాళ్లు బాధితుడికి పంపించారు. మోసానికి గురయ్యానని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# ఎన్నికల హామీ మేరకు అర్హులైన మహిళలందరికీ 2500 ఇవ్వాలి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలలో భాగంగా ఆసరా పెన్షన్లు 4000 రూపాయలు, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలందరికీ ప్రతినెలా 2500 రూపాయలు ఇవ్వాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలల గడుస్తున్నా ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుచేయకపోవడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు, 7వ వార్డు లలో అర్హత కలిగిన పెన్షన్ దారులు, మహిళల నుండి దరఖాస్తులను స్వీకరించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్హులందరితో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి, మొండి చెయ్యి చూపెడుతున్న కాంగ్రెస్ పాలనపైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, 214 బూత్ అధ్యక్షులు బోడ ఆంజనేయులు,పార్టీ ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, తోకల రవీందర్,గన్నవరం నాగరాజు,భూతు ప్రధాన కార్యదర్శి కల్లెట్ల నాగరాజు,తేజ తదితరులు పాల్గొన్నారు.





# మునుగోడులో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతి వేడుకలు మునుగోడు మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి మండల కమిటీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ ఆవరణలో దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ట్యాంక్ బండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గురజ రామచంద్రం, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, కురుమ యువ చైతన్య సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ మందుల సత్యం,మండల అధ్యక్షుడు బండారు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను అమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** పర్యావరణానికి హాని కలిగిస్తూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసే ప్రక్రియను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యయుతంగా నిరసన వ్యక్తం చేసిన మీర్ పెట్ బీజేవైఎం, బిజెపి నాయకులు. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తున్న బిజెపి నేతల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ నియంత వైఖరిని ఖండిస్తూ, మీర్ పెట్ కార్పొరేషన్ బీజేవైఎం బిజెపి ఆధ్వర్యంలో మీర్పేట్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని దహనం చేస్తుండగా బిజెపి నాయకులను మీర్పేట్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన నిలిచి పోరాడతామని గతంలో ఉన్న బిఆర్ఎస్ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు భూములను అమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని ఇవన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, బిజెపి ప్రధాన కార్యదర్శి గాజుల మదు, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మన్యం రవీందర్ రెడ్డి, మీర్పేట్ బీజేవైఎం అధ్యక్షులు, ప్రదీప్, రాజశేఖర్, విక్కి సాగర్, గోలి శ్రీనివాస్ రెడ్డి, సాధు, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్, మనీష్,శశి ముదిరాజ్, నిఖిల్ సింగ్, శ్రీనివాస్, భరత్ సింహ, నవీన్ గౌడ్, వినయ్ గౌడ్ పాల్గొన్నారు.




# పర్వేదలో ఘనంగా దొడ్డి కొమురయ్య 98 వ జయంతి వేడుకలు

### బి జె పి గ్రామ అంధ్యక్షులు ప్రశాంత్ నరేందర్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండల పర్వేద గ్రామంలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చిదిగిద రాములు ఉపాధ్యక్షులు మొంద్యగు పండు యూత్ సభ్యులు పాల్గొన్నారు ఈ సంద్భంగా బి జె పి గ్రామ అంధ్యక్షులు ప్రశాంత్ నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగా పోరాటానికి అంకురార్పణ జరిగింది ఒక 19 ఏళ్ళ యువకున్ని వీర మరణంతో, నాటి నిజాం ప్రభుత్వానికి సామంతులుగా గ్రామాల్లో భూసాములు.పంటలు పండిన,ఎండిన అవసరం లేదు.పుట్టిన పన్ను,సచ్చిన పన్ను ఆడపిల్ల ఎదిగిన పన్ను.... ఇలాంటి రాక్షస పాలనను అంతం చేయడానికి పుట్టిన గొప్పా శక్తి,వ్యక్తి దొడ్డి కొమురయ్య నాటి రోజుల్లో ఆయన చేసిన పోరాటం ఒక్క కులం కోసం కాదు. శివాజి,జ్యోతిరావు పూలే,అంబేడ్కర్, కాన్షిరా%శీ% మహనీయులు ఒక్క కులం కోసం పోరాడింది కాదు. సమాజంలో జరుగుతున అన్యాయాలు,దౌర్జన్యాలకు గురవుతున్న వారికి అండగా నిలిచిన వారే మహనీయులు ఆనాటి పోరాట యోధులు శివాజి, జ్యోతి రావు పూలే, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్, దొడ్డి కొమురయ్య అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, భరత్,వేణు, సుధాకర్, గణేష్, టి.మహేందర్, బి.శేఖర్, మాజీఉపసర్పంచ్, ఎల్లయ్య, బి, అనంతయ్య, జి.జంగయ్య,టి. విత్తలయ్య,డి శ్రవణ్, జి,వినయ్, ఎమ్.మధు,సి.శ్రీకాంత్, డి.బాలు, జి.రవి.ఎమ్.మల్లేశం, ఎస్.అంజి. యువజన సంఘాలు గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో మిర్యాల సంత వేలం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మిర్యాల ప్రతి ఆదివారం జరిగే సంతకు గురువారం అధికారులు సంత వేలంపాట నిర్వహించారు. ఎంపీడీవో పి.సునీత తెలిపిన వివరాల ప్రకారం 2025-2026 సంవత్సరానికి మొదటి పాటదారుడు వేల్పుల లింగయ్య రూ"12,63,000/- హక్కులను పొందారు. గతంలో ఎప్పుడు రానటువంటి సంత ఆదాయం ఈసారి అత్యధిక రేటుకు వేలంపాట పాడారు. ఈనాటి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్,తుంగతుర్తి సీఐ రఘువీరరెడ్డి,ఎస్సై మహేంద్రనాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రములో జరుతున్న సీసీ రోడ్డు పనులు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి పరిశీలించి నాణ్యత ప్రమాణాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తోనకునూరి సైదులు గౌడ్,బంటు బద్రీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి
- వాస్తవాలను తెలుసుకొని మాట్లాడు గంగిడి మనోహర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపూర్,ఏప్రిల్ 03(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గం లోఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా నిరంతరము కృషి చేస్తూ ఉంటే బిజెపి నాయకులు కావాలని తప్పుడు ప్రచారంతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి తప్పుదారి పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా నారాయణపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, తెల్ల రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు, ఇలాంటి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ దే అని అన్నారు . బీసీలకు విద్య ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా బిజెపి శ్రేణులు కృషి చేయాలి. మంత్రి పదవి పై ఉన్న జాస ప్రజలపై లేదనడం విడ్డూరంగా ఉందని వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి వస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెంది మెరుగైన మౌలిక వసతులు పేద ప్రజల సంక్షేమం విద్య, వైద్యం ఉద్యోగం, రైతాంగ కూలీలసంక్షేమం కొరకు కృషి చేస్తున్నారని అన్నారు. బిజెపి నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి అలా మాట్లాడడం మంచిది కాదని ఈ సందర్భంగా ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేసవి కాలంలో మంచినీటి ఏద్దడిని అరికట్టడం కోసం తన సొంత నిధులతో గ్రామ గ్రామాన మంచినీటి బోర్లు వేయించి ప్రజలకు దాహార్తి తీర్చే విధంగా కృషి చేస్తున్నారని ఇది గమనించి మాట్లాడడం మంచిదని,నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం శ్రీశైలం ఎస్ఎల్బీసీ స్వరంగం ద్వారా మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే దిశగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని వైద్య రంగాన్ని విద్యారంగాన్ని రహదారుల వ్యవస్థను పోడు భూముల సమస్య పరిష్కరించే విధంగా అధికారులతో రివ్యూ చేస్తూ పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారని. ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకమైన నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచే దిశగా పనిచేస్తున్నారని విమర్శలుమాని అభివృద్ధికి కృషి చేయడం మంచిదని ఈ సందర్భంగా అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి అక్బర్ అలీ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కుక్కల నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘన%శీ% అంజయ్య, రాత్తుపల్లి యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండల సెక్రెటరీ లు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్,ఈద శంకరయ్య, మాజీ గ్రామ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, చిలువేరు అంజయ్య, గుండమల మల్లేష్, సింగం కృష్ణ, రేవనపల్లి గోపాలు, చిలువేరు నరసింహ, ఈసం బన్నీ, వలిగొండ మాధవులు, బానోత్ కిరణ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

- నవాబ్ పేటలో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టిన చేవెళ్ల ఎమ్మెల్యే...!
- సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...,
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పేదలకు సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రక నిర్ణయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించి అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన రూ.2,00,2320 లక్షల షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మీకీ సంబందించిన 20 చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు.2013లో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరీబీ హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని,వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వివరించారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో,ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసంతో రూ. 5 లక్షల వరకు సబ్సిడీతో బ్యాంకు ద్వారా రుణాలు అందజేస్తామని,వాటిని వినియోగించుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ రాంరెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,తహసీల్దార్ జయరాం,డైరెక్టర్లు నర్సింహా రెడ్డి,ఎండీ ఖదీర్,రాజశేఖర్ రెడ్డి,తలారి కుమార్,డీలార్ల సంఘం జిల్లా అధ్యక్షులు జుక్కరెడ్డి,విటలయ్య,మల్లేశం, రవీందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి,నాయకులు నాగిరెడ్డి,ఏసు దాస్,తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయి: మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని మల్కాజ్గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు సంక్షేమ పథకాలతో ఆదుకుందని తెలిపారు. రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వైస్ ప్రేమ్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, రామ్ చందర్, నాగరాజు, ఎస్ ఆర్ ప్రసాద్,సిరిగిరి రాజు,చంద్రశేఖర్, ఫరీద్, మనోజ్, ఇస్తారి, కొమురయ్య, ఇందిరా ప్రియదర్శిని, ఆశా, కనక లక్ష్మి, సంపత్ గౌడ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాలా పూడికతీత పనులు పరిశీలించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

**క్రైమ్, మిర్రర్, మల్కాజిగిరి:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా వచ్చేస్తానని కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని షిర్డీ నగర్ లో జరుగుతున్న నాలా డీ సిల్టింగ్ పనులను స్థానిక నాయకులు, కాలనీవాసుల తో కలసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ డీ సిల్టింగ్ పనులు చేస్తున్నామని తెలిపారు. నాలా పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ శ్రీకాంత్, నాయకులు సత్యనారాయణ,ఉమేష్ సింగ్, బి కే శ్రీనివాస్,అరుణ్,మధు,రాహుల్,కాలని వాసులు రంజిత్ కుమార్,ఆనంద్ గౌడ్, కిషోర్ కుమార్, సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# గుమ్మడిదలలో గంజాయి, నాటు తుపాకీ స్వాధీనం?

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి:** - సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజక వర్గం గుమ్మడిదల మండల పరిధిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఒక కేజీ గంజాయి, నాటు తుపాకీ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. బీహార్ రాష్ట్రానికి చెందిన భూపేందర్ కుమార్ అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. తదుపరి తనిఖీల్లో అతని వద్ద గంజాయి, నాటు తుపాకీ లభ్యమైనట్లు తెలుస్తోంది. దీంతో పోలీసులు క్షుణ్ణంగా దర్యాప్తు ప్రారంభించారు. నిషేధిత పదార్థాలు నాటు తుపాకీ అతనికి ఎలా లభించాయి? వీటికి మరెవరి ప్రమేయం ఉందా? అనే కోణంలో లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నట్లు పోలీసులు తెలుపుతున్నారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు, గుమ్మడిదల పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగిస్తున్నారు.

## రెండు లక్షల 60 వేల రూపాయల ఎల్ఓసి అందచేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి** - ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన సురేందర్ రావు కుమార్తె కీర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 60 వేల రూపాయల విలువైన ఎల్ఓసి నీ కీర్తి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాణిక్ ప్రభు, శ్రీ రాములు, రాజన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హెచ్ సి యూ విద్యార్థులపై దుర్మార్గంగా వ్యవహరిస్తే ఊరుకోము

- జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (క్రైమ్ మిర్రర్):** హెచ్ సి యూ భూములను అమ్ముతేనే ఖజానా నిండుతుందా, పర్యావరణ పరిరక్షణ లో ప్రభుత్వానికి బాధ్యత లేద, యూనివర్సిటీ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడం వారిపై కేసులు పెట్టడం దుర్మార్గం అని జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై వెంటనే కేసులు కొట్టివేయాలని, హెచ్ సి యూ 400 ఎకరాల ఆక్రమణ ఆపివేయాలని, లేనిచో జనసైనికులు ఉద్యమించడం తప్పదని అన్నారు.



# ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో " డాక్టరేట్ "అందుకున్న తంగడపల్లి వాసి

- ఇది నా జీవితంలో చిరస్మరణీయమైన రోజు
- డాక్టర్ గణేష్ ఊదరి



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి కి చెందిన ఊదరి గణేష్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ లో " డాక్టరేట్ "అందుకున్నారు ఈ సందర్భంగా తను మాట్లాడుతూ నేను చిన్నప్పటి నుండి అనేక కష్టాలను ఎదుర్కొంటూ, నా ప్రయాణాన్ని ప్రారంభించాను. ఎన్నో అడ్డంకులను అధిగమిస్తూ, అనేక రాత్రులు నిద్రలేక శ్రమిస్తూ, నిరంతరం ముందుకు సాగుతూ నేడు నా కలను సాకారం చేసుకున్నా. "గణేష్" నుండి "డాక్టర్ గణేష్ ఊదరి" గా మారిన ఈ ప్రయాణం వెనుక ఉన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ స్థాయికి చేరుకోవడంలో నా తల్లిదండ్రుల కృషి, వారి ఆశయాలు, నాకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన స్నేహితులు, ముఖ్యంగా నాకు జ్ఞానం బోధించిన గురువులు, అందరి సహకారం నాకు బలంగా నిలిచింది. నా వెనుక నిరంతరం నడిపించిన అదృశ్య శక్తి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు. వారి ఆలోచనలు, వారి త్యాగం, వారి స్ఫూర్తి లేకపోతే, నేను ఈ స్థాయికి చేరుకునే అవకాశం ఉండేది కాదు. నా విద్యా జీవితాన్ని వెనక్కి తిరిగి చూస్తే, చదవడానికి ఎప్పుడూ భయపడలేదు, కానీ చదువును కొనసాగించేందుకు మాత్రం ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నాను. రోజువారి కూలి పనులు చేస్తూ, నా విద్యాభ్యాసాన్ని కొనసాగించాను. ఎన్నో రాత్రులు ఆకలితో గడిపినా, ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నా, అనుకున్న లక్ష్యాన్ని ఎప్పుడూ వదులుకోలేదు. నేడు నా పి. హెచ్ .డి పూర్తి చేసుకున్న ఈ క్షణం, నా తల్లిదండ్రుల గర్వానికి కారణమవ్వడం నాకు గణనీయమైన ఆనందాన్ని అందిస్తోంది. నా విద్యాభ్యాసం ఎం.ఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ), ఎం.ఎస్సీ (ఫోరెన్సిక్ సైన్స్), బి. ఎడ్ వరకు కొనసాగించిన నేను, ఈ రోజు నా పేరుకు ముందు వచ్చిన "డాక్టర్" అనే పదమే నాకు గొప్ప గౌరవాన్ని, సంతృప్తిని కలిగిస్తోంది. నా డాక్టరల్ డిగ్రీని భారతదేశంలోని అత్యున్నత పరిశోధనా సంస్థల్లో ఒకటైన సి. ఎస్ .ఐ .ఆర్ -ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, హైదరాబాద్ లో పూర్తిచేశాను. నా పరిశోధన విజిబుల్ లైట్-డ్రివెన్ ఆర్గానో ఫోటోకాటలిసిస్ పై కేంద్రీకృతమై ఉంది. పర్యావరణానికి హాని కలిగించకుండా, పర్యావరణ అనుకూల (ఎకానమీ -ఫ్రెండ్లీ ), హరిత రసాయన సిద్ధాంతాలు (గ్రీన్ కెమిస్ట్రీ ప్రిన్సిపుల్స్ ) ను అనుసరిస్తూ, బయో-సక్రియమైన హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను అభివృద్ధి చేయడంలో నా పరిశోధన ప్రత్యేకమైన దోహదం అందించింది. ఇవి ఔషధ పరిశ్రమకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయడం నా ప్రధాన లక్ష్యం. నా పరిశోధన ద్వారా భవిష్యత్ తరాలకు పర్యావరణ అనుకూల, రసాయన పరంగా సురక్షితమైన మార్గాలను అందించగలననే విశ్వాసం నాకు ఉంది. నా శ్రమ దేశానికి ఉపయోగపడాలని, నా పరిశోధన ద్వారా ఔషధ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ అద్భుతమైన ప్రయాణంలో నన్ను ప్రోత్సహించిన, నాకు మార్గదర్శనం చేసిన నా పరిశోధనాధికారి సైంటిస్ట్ డాక్టర్ సూర్యప్రకాశ్ సింగ్ గారుకి నా ప్రత్యేక కృతజ్ఞతలు. వారి మార్గదర్శకత్వం లేకపోతే, నా పరిశోధన విజయవంతం అయ్యేది కాదు. ఈ రోజు నా తల్లిదండ్రులకు, నా గురువులకు, నా స్నేహితులకు, నన్ను నమ్మి నడిపించిన ఈ సమాజానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా, నా బాల్య దశలో నన్ను విద్యారంగంలో ప్రోత్సహించిన నా గురువామె శివజ్యోతి మేడం సమక్షంలో నేను నా డాక్టరేట్ అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ రోజు నా గురువామె సమక్షంలో డాక్టరేట్ తీసుకోవడం నాకు మరింత సంతోషాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది. నా ప్రయాణం ఎవరికైనా స్ఫూర్తిదాయకంగా నిలిస్తే, అదే నాకు నిజమైన గౌరవం అని అన్నారు. తనకి డాక్టరెట్ రావడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. "కష్టపడి చదివిన విద్యే నిజమైన ఆస్తి - అది మన జీవితాన్ని మారుస్తుంది!"

# డంప్ యార్డ్ రద్దు చేయాలని రైతుల డిమాండ్

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి** - సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో నల్లవల్లి ప్యారానగర్ డంప్ యార్డ్ వ్యతిరేకంగా రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 58వ రోజుకు చేరుకుంది. బొంతపల్లి, వీరన్న గూడెం రైతు ప్రతినిధులు దీక్షకు సంఘీభావం తెలిపారు. నల్లవల్లి గ్రామ శివాజీ విగ్రహం వద్ద మహిళలు, యువకులు గ్రామ ప్రజలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. డంప్ యార్డ్ వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి డంప్ యార్డ్ రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో జేఏసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, తులసీదాస్, విజయ భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, పోచుగారి మోహన్ రెడ్డి నల్లవల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ (ఎస్ఈఏ) ఆధ్వర్యంలో శ్రీ సీతరామ కళ్యాణం...ఉగాది పురస్కారాలు

- వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ప్రముఖ వ్యక్తులకు సన్మానం
- టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ (ఎస్ఈఏ)జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (క్రైమ్ మిర్రర్) :** సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఎస్ఈఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ ఈ నెల 5న ఉప్పల్ భాగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని, అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ




సోదరీసోదరమణులందరు పెద్ద ఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారల కన్వీనర్ ఆర్ సి మూర్తి, సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, సీ తెలంగాణ అధ్యక్షులు సాయి ప్రసాద్, సమన్వయకర్త శరన్ కందల, జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, శ్రీరంగం ఫౌండేషన్ కో- చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, రాజ్య లక్ష్మి యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, శశి హరి, పవన్, లక్ష్మి మోహన్ తదితలులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను సాక్షదాయాలతో సహా బయటపెడతాం

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (క్రైమ్ మిర్రర్) :** పది సంవత్సరాల బిఆర్ఎస్ గవర్నమెంట్ లో జరిగిన అవినీతి అక్రమాలను సాక్ష్యాధారాలతో సహ బయట పెడతామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హెచ్చరించారు. హెచ్ సి యూ భూమి వివాదం పై బిఆర్ఎస్, బిజెపి విధానాలపై రమేష్ బాలానగర్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ హెచ్ సి యూ భూముల వివాదాన్ని విద్యార్థులను ముందు పెట్టి రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు హెచ్ సి యు భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం ముఖ్యమంత్రిని విమర్శించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దొంగే దొంగ అన్నట్లు కృష్ణారావు తీరు ఉందన్నారు. గత 1%#% ఏళ్లలో కూకట్ పల్లి నియోజకవర్గంలో చెరువులు, కుంటలు, శిఖం భూములు చివరకు నాలాలను సైతం వదలకుండా కబ్జా చేసాడని వీటన్నింటి వ్యవహారం బయటకు తీస్తామని ఎమ్మెల్యే తీరును ఎండగడతామని రమేష్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రభుత్వానికి చెందిన ప్రతి ఇంచ్ భూమిని కాపాడుకుంటున్నామని హౌసింగ్ బోర్డ్ కు చెందిన ప్రతి కాళీ స్థలానికి ఫెన్సింగ్ వేస్తున్నామన్నారు. యూనివర్సిటీ కి చెందిన ఒక అడుగు భూమి కూడా ప్రభుత్వం తీసుకోదని విద్యార్థులు ఆందోళన విరమించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పేరుతో 1200 మంది విద్యార్థులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ ది అని ఇప్పుడు కూడా హెచ్ సి యూ విద్యార్థులను రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందన్నారు. ప్రజా




సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం 16 గంటలు పనిచేస్తున్నారని పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం, స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు శిక్షణ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రేషన్ కార్డులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు కేవలం నోటిమాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. సన్న బియ్యం తో పాటు మరో 9 నిత్యావసర వస్తువుల కిట్ ను ప్రజలకు త్వరలోనే అందించనున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ కు ఇక భవిష్యత్తులో పుట్టగతులు ఉండబోవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, దండుగుల యాదగిరి, పుష్ప రెడ్డి, గోపిశెట్టి రాఘవేంద్ర, కుక్కల రమేష్, మేకల రమేష్, మధు గౌడ్, ఐజాచ్, శివ చౌదరి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమం

**విరాళం అందించిన**

**ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ధ్వజస్తంభానికి అయినా ఖర్చులు 1,45,000 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి శ్రీ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ వారు గ్రామ పెద్దలు



ఆలయ అర్చకులు సన్మానించడం జరిగింది. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఈ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండాలని గత పాలకులు కోరుకున్నారు

- కొన్ని రాజకీయ పార్టీలు అబద్ధాల మీద బతుకుతున్నాయి
- తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద కక్షతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రధాన ప్రతిపక్షం న్యాయంగా ప్రభుత్వానికి రావాల్సిన భూమిని అడవి కింద జమకట్టి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపుల్ల వేస్తున్న బీఆర్ఎస్ కుళ్ళు రాజకీయలను సమర్థిస్తూ పోతే రాష్ట్రానికి తిరోగమనం తప్పదని తెలంగాణ ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మోకాలు అడ్డుతున్న కేటీఆర్ గ్యాంగ్ ను ఇలానే ఉపేక్షిస్తే రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తుందని, ఈ గులాబీ గుంటనక్కల దళం అన్నారు. కేటీఆర్ నీ కుళ్ళు రాజకీయాలు నేడు విద్వేషాలు రెచ్చగొట్టడానికి పనికిరావొచ్చేమో గాని, నువ్వు ఉసి గొల్పిన పిల్లలకు నిజం తెలిసినవాడు నీ మొహం మీద ఊయక మానరని, మనకి అభివృద్ధి చేయడం ఎలాగూ రాదు చేసే వాళ్ళను చూస్తే ఓర్వ లేకపోతున్నారని అన్నారు. ఇకనైనా ఆ కుళ్ళు బుద్ధి మాని రాష్ట్ర ప్రయోజనాలకై రాజకీయం చేయాలని, లేదంటే తెలంగాణ సమాజం క్షమించలేని ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించిన

- కౌండిన్య యువజన సంఘం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధ వారం రాత్రి నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కౌండిన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు నాతి వెంకటరామయ్య గౌడ్, బి ఆర్ ఎస్ మండల నాయకుడు నాతి శ్రీను గౌడ్ అంతటి సత్తయ్య గౌడ్ గారు అంతటి శ్రీనివాస్ గౌడ్(డీలర్), నాతి శ్రీనివాస్ గౌడ్ , నాతి గోపాల్ గౌడ్,నాతి స్వామి గౌడ్, నాతి విజయ్ గౌడ్ పోలగోని విజయ్ గౌడ్, అంతటి నరేష్ గౌడ్, పోలగోని శివ గౌడ్ అంతటి సురేష్ గౌడ్ యువజన సంఘం నాయకుడు తదితరులు పాల్గొన్నారు





# పేదలకు వరంగా మారిన ముఖ్యమంత్రి సహాయ నిధి..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని అజ్జిలాపురం, తమ్మడపల్లి, కుదాబాక్షుల్లి, గ్రామాలలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్ గురువారం పంపిణీ చేశారు.. నేనావత్ వెంకటేష్ కు 60 వేల రూపాయలు, సేగోజు ఈశ్వరచారికి 60 వేల రూపాయలు, ఎ. శ్రీరాములుకు 60వేల రూపాయల చొప్పున చెక్కులను పంపిణి చేశారు.. ఈ సందర్బంగా రాందాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని కొనియాడారు.. ఈ లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. ప్రజల కోసం ఆలోచించే గొప్ప ఎమ్మెల్యే కోమటిరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఉరిపక్క జంగయ్య, మాజీ సర్పంచ్ దండేటికార్ అంజయ్య, కొట్టం రమేష్, ఎలిమినేటి సతీరెడ్డి, కొట్టం శ్రీనివాస్, రామిడి వెంకట్ రెడ్డి, ఉప్పునూతల మల్లయ్య, చిన్నమల్లయ్య, సత్తయ్య, మెగవత్ గోపాల్, సిలువేరు యాదయ్య, గ్యార వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల, వేంబాయి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపు మేరకు చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపాటి లక్ష్మీనరసింహ, పల్లపు బుద్ధుడు, పోలగోని స్వామి, కోనేటి యాదగిరి, జంపాల శ్రీనివాస్, అద్దుల లింగారెడ్డి , అద్దుల నర్సిరెడ్డి , వడ్డేపల్లి లక్ష్మయ్య , ఒర్సు శ్రీరాములు , అద్దెల సుధీర్ రెడ్డి , సత్తయ్య, శ్రీధర్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది



# బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (క్రైమ్ మిర్రర్) :** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఐయామ్ లో జరిగిన అభివృద్ధిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరుగుతున్న విధ్వంసాన్ని ముఖ్యంగా శేర్లింగంపల్లి లో హెచ్ సి యూ లో జరుగుతున్న విధ్వంసం ప్రజలకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని, నాడు కెసిఆర్ ప్రకృతిని కాపాడుతూ హరితహారం పేరుతో చెట్లు నాటి జీవరాశులకు, భవిష్యత్ తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్ శాతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా చెరువులు, కుంటలు ప్రాజెక్టులతో జలకళతో తెలంగాణ రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని ఎక్కడ చూసినా ఎండిన చెరువులు, కుంటలు, అభివృద్ధి పేరుతో చెట్లు నరకడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇవన్నీ కూడా ప్రజలకు తెలియ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తుందని ప్రతీ కార్యకర్తను కూడా పార్టీ గుర్తుపెట్టుకుని వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా



తెలియజేశారు. ఈ నెల 27వ తేదీన జరుగు ప్లీనరీ కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, గోపరాజు శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా, బిఎస్ ఎం కిరణ్ యాదవ్, మెడ్ ప్లస్ శ్రీనివాస్, సయ్యద్ ముజిద్, మారబోయిన రవి యాదవ్, శ్రీకాంత్, సాయి మిద్దెల మల్లారెడ్డి, ఆర్కే గౌడ్, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్, సలీం పాషా, బాబు మియా, ఎడివ శ్రీకాంత్, పండరి శ్రీకాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ను అభినందించిన మాజీ మంత్రి హరీష్ రావు



తన ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. మున్ముందు తన ట్రస్ట్ పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. అనంతరం సిరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో బోయిన్ గుట్ట తండాలో సేవాలాల్ మహారాజ్, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సభలో పాల్గొన్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు జరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే హరిగోశలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో అరహామీ కూడా నెరవేర్చలేదని పండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అనేక హరిగోశలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు ఉంటాయని పైరయ్యారు. ప్రజా పాలనను గాలికి వదిలి తన కుటుంబ ఆదాయాన్ని పెంచుకుంటున్నాడని సూచించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి బందోబస్తు లేకుండా బోయిన గుట్ట తండకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సర్కార్ ది మాయ మాటలు తప్ప.. చేతలు ఒక్కటి లేదని అన్నారు. ప్రజలను మోసం చేసింది కాకుండా చివరికి దేవుళ్ళను కూడా ఒట్టేసి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ మాజీ జడ్పిటిసిలు ఉప్పల వెంకటేష్, అనురాధపత్యా నాయక్, విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సి ఆర్ పి ఎఫ్ 141 - గిరిజన సంక్షేమానికి శక్తి, జీవన మార్పుకు దీప్తి!

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 03:** 2025 జనవరి నుంచి మార్చి వరకు, భద్రాద్రి కొత్తగూడెం మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో, సి ఆర్ పి ఎఫ్141 బెటాలియన్ భద్రాచలం, యటపాక, దుమ్ముగూడెం, చెర్ల, ఏడుగురాళ్లపల్లె మరియు అల్లిగూడెం గ్రామాల గిరిజన సముదాయాల అభివృద్ధికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. గ్రామీణులకు డిజిటల్ అక్షరాస్యత, జీవనోపాధి అవకాశాలు వంటి రంగాల్లో శిక్షణ అందించడం ద్వారా, ఆర్థిక స్వయం సమృద్ధిని పెంపొందించడం, సామాజిక స్థిరత్వాన్ని బలపరచడం, మరియు భవిష్యత్తును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మూడు నెలల కాలంలో, సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ ఈ మారుమూల ప్రాంతాల్లో స్థిరమైన మార్పు తీసుకువచ్చి, స్థానిక ప్రజలకు ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి అవకాశాలు, మరియు వెలుగు నిండిన భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తోంది.




**జీవనోపాధి ద్వారా సమృద్ధి, ఆర్థిక స్వావలంబనకు మార్గం!**

సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ 2025 కింద, సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ ఈ గ్రామాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు వివిధ ఆదాయ వృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. గ్రామస్తులకు స్వయం సమృద్ధిని అందించేందుకు, కొవ్వొత్తుల తయారీ, అగరబత్తి ఉత్పత్తి, డిటర్జెంట్ తయారీ వంటి రంగాల్లో నైపుణ్యశిక్షణతో పాటు, అవసరమైన పరికరాలు మరియు సామాగ్రిని అందించింది. అంతేకాకుండా, గ్రామస్థులకు తేనెటీగ పెంపకం సరికొత్త ఉపాధి అవకాశాన్ని అందించింది. తేనె సేకరణతో పాటు, వ్యవసాయ అభివృద్ధికి ఇది మేలు చేసేది. తేనెటీగల పరాగసంపర్కం వల్ల పంటల దిగుబడి గణనీయంగా పెరిగింది తదుపరి సాంకేతికత ప్రాముఖ్యతను గుర్తించి, కంప్యూటర్ ప్రోగ్రామ్స్, డిజిటల్ నైపుణ్య శిక్షణ, ఇంటీరియర్ డిజైనింగ్, 3డి మోడలింగ్ వంటి కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలను తెరవడంతో పాటు, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తుంది. ఇలా సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్. గ్రామాల ఆర్థిక స్వావలంబనను పెంపొందించి, స్వయం ఉపాధి అవకాశాలు అందిస్తూ, పేదరికం తగ్గించేందుకు కృషి చేస్తోంది.నమ్మకాన్ని పెంపొందిస్తూ, శాంతిని నెలకొల్పుతూ స్నేహపూర్వక పోలీసింగ్ మరియు నేర్చుకునే అవకాశాలను అందించడం ద్వారా, బెటాలియన్ తన అంకితభావంతో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. ఇది స్థానిక కమ్యూనిటీలను శక్తివంతం చేసి, ఎవరూ వెనుకబడిపోకుండా చూసుకుంటోంది. ఈ ప్రయత్నాల ప్రభావంగా, అనేక మంది నక్సల్స్ మరియు వారి మద్దతుదారులు శాంతి మరియు అభివృద్ధిని స్వీకరించి లొంగిపోయారు. బెటాలియన్ ప్రభావం భద్రతకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజానికి ఆశాకిరణంగా మారి, మార్పుకు దారితీసే శక్తిగా నిలుస్తోంది.

# కాంగ్రెస్ అంటేనే మోసం

- వాయిదా పద్ధతిలో కూడా అమలు చేయని హామీలు
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**క్రైమ్ మిర్రర్, పెగడపల్లి :** అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేశామని అబద్ధాలు చెప్పి తెలంగాణా ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ అంటేనే మోసం అని అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో అమలు చేస్తామని తర్వాత పండుగలు పబ్బాలు అంటూ కాలం వెల్లదీస్తుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి తెలంగాణా ఆదాయం ప్రతినెల పద్దెనిమిది వేల కోట్లని అందులో ప్రభుత్వం జీతాల రూపంలో అరువేల అయిదు వందల కోట్లు, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ రూపంలో మరో అరువేల అయిదు వందల కోట్లు చెల్లిస్తే మిగతా అయిదు వందల కోట్లు సంక్షేమ పథకాలకు సరిపోవడం లేదని చెప్పి ఇన్ని హామీలు అమలు చేశామని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని రైతు భరోసా ఇవ్వకున్నా రెండు లక్షలు రుణమాఫీ చేయకున్న అయిదు వందలు బోనస్ రాష్ట్రములోని ఇంకా సగం మంది రైతులకు ఇవ్వకున్నా ఇచ్చినట్టు చెప్పడం అయిదు వందలకు సిలిండర్ ఇవ్వకున్నా ఇచ్చినట్టు చెప్పడం చూస్తే ఇక ఏఒక్క హామీ కూడా అమలు చేయకుండా చేతులు ఎత్తేయడమేనని అందుకే ప్రతి విషయానికి గత ప్రభుత్వం తప్పిదం వల్లే జరిగిందని నెట్టేయడం సరికాదని గత



ప్రభుత్వం అప్పులు తప్పులు చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే బిఆరెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి తేడా లేదని రెండు పార్టీలు ప్రజలను మోసం చేయడానికి కంకణం కట్టుకున్నాయని ఏద్దేవాచేశారు. హామీల అమలుకు గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని అన్నారు.మహిళా సంఘాలకు అయిదు లక్షలు రుణమాఫీ చేసి పది లక్షలు వడ్డీలేని ఋణం ఇవ్వడం, ప్రతినెలా 2,500/- స్కూటీల పంపిణీ, తులం బంగారం అంటూ మహిళలను నాలుగు వేలు ఫించన్ అంటూ వృద్దులను నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టదానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఆరు గ్యారంటీల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే హైడ్రా హెచ్ సి యూ లాంటి వివాదాలకు తెర లేపుతున్నాడని విమర్శించారు.ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం పంపిణీ చేయకున్నా చేసినట్టు గొప్పలు చెప్పడం సరికాదన్నారు.

## అక్రమ అరెస్టులను ఆపాలి- బూడిద సురేష్.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** సెంట్రల్ యూనివర్సిటీ హెచ్.సియూ భూముల వివాదంపై విద్యార్థులతో ప్రభుత్వం చర్చలు జరపాలని, ఆ భూములు యూనివర్సిటీకి చెందేలా చూడాలని, ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ప్రశ్నిస్తున్న విద్యార్థులను అక్రమ అరెస్టు చేయడం సరికాదన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు అరెస్ట్ లు చేస్తూ, నాయకులను, విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.. గురువారం మర్రిగూడ పోలీస్ లు సురేష్ ను ముందస్తు అరెస్ట్ చేసి హైదరాబాద్ కు వెళ్లకుండా ఆపారు..



# అగ్నిప్రమాదంలో వ్యక్తి సజీవ దహనం





**భద్రాద్రికొత్తగూడెం ఏప్రిల్ 03** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట గ్రామపంచాయతీ పరిధిలోని తాలకదారు బంజర గ్రామంలో గత రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించింది. అగ్ని ప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. షేక్ యాకుబ్ పాషా, గౌస్ పాషా అనే ఇద్దరు వ్యక్తుల ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో గౌస్ పాషా (34) అనే వ్యక్తి సజీవ దహనం అయ్యాడు. అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో గౌస్ పాషా ఇంట్లో నుండి బయటికి రాలేకపోయాడు. కుటుంబ సభ్యులు అతనిని బయటకు తెచ్చేందుకు ప్రయత్నించిన మంటలు వ్యాప్తి చెందడంతో ఏమి చేయలేకపోయారు. దీంతో అగ్నికి ఆహుతి అయ్యాడు. మృతుడు గౌస్ పాషాకి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. అర్ధరాత్రి కావడంతో బాధితులు ఏం చేయాలో తెలియని దిక్కు తోచని స్థితిలో ఉండిపోయారు. ఇంట్లోని గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి అని, కట్టు బట్టలతోనే బయటపడ్డామని బాధితులు తమ ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు గ్రామపంచాయతీ ట్రాక్టర్ సహాయంతో మంటలు అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు..